కథ

# అద్దారగ



ప్రతివ్యక్తికి ప్రతిపనిలో ఎపుడో ఒకప్పుడైనా విసుగు రాకుండా ఉండదు. విసుగు సహజం. మానసిక వత్తిడి వల్ల విసుగుపుడుతుంది. పని భారం కావచ్చు. చేస్తున్న పనే చేయడం వల్ల కావచ్చు. చేస్తున్నపనికి ఎవరైనా అడ్డు తగిలినప్పుడూ శరీరంలో శక్తి తగ్గినప్పుడు, విసుగు రావడం సర్వసాధారణం. విసుగు చోటు చేసుకున్నప్పుడు తన మీద తనకే విసుగుతో పాటు కోపంతో డై- మనశ్శాంతి లేకుండా చెయొచ్చు. లేదా...తన చుట్టూ వున్న వాళ్లమీద విసుగును ప్రదర్శించవచ్చు. విసుగుతో పరిసరాలని పరి స్థితుల్ని మరిచి పోయి ఎదుటివారిమీద విరుచుపడటం ఏమాత్రం సమంజసం కాదు. కనుక విసుగు నుండి తప్పించు కోవడానికి మార్గం మనమే వెతుక్కోవాలి. ప్రశాంతంగా ఏదైనా పార్కు వెళ్లాలి. అలాగనే చేశాడు, శ్రీరామ్. ఉద్యోగంలో పనివత్తిడి వల్ల విసిగి వేసారిన శ్రీరామ్ పార్కుకు వెళ్లాలని బయటికి బయలు దేరాడు. బజారులో లక్ష్మణకుమారుడు అనే అప్పులిచ్చేవాడు కలిశాడు.

**- అనంత రామచంద్రయ్య**

అతన్ని చూసి, శ్రీరామ్ సంతోష పడ్డాడు. శ్రీరామ్ లక్ష్మణ కుమారుని పలుకరించాడు బ్రదర్! మంచి సమయానికి కలిశావు. మనసు బాగలేదు జేబులో డబ్బులు లేవు. ఏదో పార్కుకు వెళ్లాలనుకున్నాను. నీ జేబులో వంద రూపాయ లుంటే ఇచ్చుకోరా!" నింపాధిగా ప్రాధేయపడ్డాడు శ్రీరామ్.

"పాతబాకి వందరూపాయలు ఇస్తేనే... ఈ వంద ఇస్తాను" సనుగుడుతో అన్నాడు లక్ష్మణకుమారుడు.

"ఇస్తాడు లేరా! ఉంటే త్వరగా ఇవ్వు! నీ ఋణంలో ఏమీ పోడు" అక్కడికి అప్పుడే వచ్చి నిలబడ్డ, మధు చమత్కారంగ అనునయంగ అన్నాడు.

లక్ష్మణకుమారుడు తరుచి తరుచి ఆలోచించి ఆలోచించి మధును ఎగా దిగా చూస్తు "శ్రీరామ్! ఇందా... వంద రూపాయలు" వందరూపాయలు శ్రీరామ్ చేతుల్లో పెడుతూ...

"శ్రీరామ్ మరి పాతబాకి ఎప్పుడు ఇస్తావు?" అమాయకంగా అన్నాడు లక్ష్మణ కుమారుడు. శ్రీరామ్ చేతుల్లో వున్న వందరూపాల నోటును మధు తీసుకొని, ఒకసారి శ్రీరామ్ చుట్టు తిరిగి, "లక్ష్మణ కుమార? శ్రీరామ్ నీకు ఇవ్వవలసిన వంద రూపాయల బాకి ఇస్తున్నాను జేబులో పెట్టుకో...బాకీ క్లో[illegible] "అవునా" అన్నాడు యదోచితంగా

"అ... తీరి పోయినట్టే..." తల గోకుతూ...ఆలోచిస్తు అన్నాడు లక్ష్మణకుమారుడు.

"బ్రదర్! నా బాకి తీరిపోయినట్టేనా?" అన్నాడు శ్రీరామ్.

"అవును బ్రదర్ తీరింది. గాని, మరి ఇప్పటి బాకీ...?" తలగోకుతూ అన్నాడు లక్ష్మణ కుమారుడు.


'ఇంక ఇప్పటిబాకి, అంటావేమిటి? లక్ష్మణా! నువ్వ ఇంటి నుండి బైటికి వచ్చేటప్పుడు నీ జేబులో ఎన్ని రూపాయలు వేసు కొని వచ్చావు? చెప్పగలవా? చెప్పు" వెటకా రంగా అన్నా డు, మధు.

"వంద రూపాయలు" అవమాయకం గా అన్నాడు లక్ష్మణ కుమారు.

"మరీ" నీ చేతిలో ఎన్ని రూపాయలు వున్నాయి?

"వందరూపాయలు"

"ఇంకేమి? నీ డబ్బులు నీ దగ్గరే ఉన్నట్టే గదా.... "చమత్కరించాడు మధు. వెర్రిబాగు లోడైన లక్ష్మణ కుమారుడు వెను తిరుగుతూ... "అవున వును ఉన్నాయి నా డబ్బులు నాకున్నాయి. ఏమిటో నా బుర్ర పని చెయ్యడం లేదు" అంటు వంద రూపాయల నోటు జేబులో పెట్టుకుంటు వెళ్లిపోయ్యాడు. లక్ష్మణ కుమారుని అమాయ కత్వానికి, పాత భాకి తీరిపోయినం దులకు శ్రీరామ్ మధు నవ్వు కుంటు వెళ్లిపో



య్యారు.

శ్రీరామ్ నేరుగా మౌలాలిలో ఉన్న తన అక్క గారింటికి వెళ్లాడు. శ్రీరామ్‌కు ఇంక పెళ్లికాలేదు. సంబం ధాలు వస్తున్నా...తప్పిపోతున్నాయి. సంబందాలు తప్పిపోవడం వల్ల అక్క కూతురునే చేసుకో వాలని నిశ్చ యించుకున్నాడు శ్రీరామ్. మౌలాలిలో ఉన్న తన అక్క ఇంటి తలుపు తట్టాడు శ్రీరామ్.

"అక్కయ్యా! అక్కయ్యా!" తలుపుతట్టాడు.

"ఎవరూ...వస్తున్న" అంటూ తలుపు తెరచింది సంధ్య.

"వరే...శ్రీరామ్! బాగున్నావ? రా! కూర్చో..." స్వాగతించింది.

"అక్క! జానకి కనిపించడం లేదేంటి?" ఆదూర్థగ అన్నాడు శ్రీరామ.

"అక్కడే...ఎక్కడో...వుంటుంది లేరా! ముందు కాళ్లు కడుకో కాస్త ఎంగిలి పడుదువుగానీ..." అంది సంధ్య.

000

"అది కుదరదు అక్కయ్య! జానకి నా కంటికి కనిపిస్తేనే గాని, నేను బోంచేయ్యను"భీష్మించి కూర్చున్నాడు శ్రీరామ్.

"అబ్బ! నీకింక పోకిరి పనులు పోలేదన్నమాట జానకిని వెతక బోయింది సంధ్య. అంతలో జానకి ఎక్కడి నుండో తుఫానులా వచ్చి, "వచ్చాను భావ!" అంటు అరస్తు వచ్చింది జానకి.

వచ్చావ? జానకి! నీకేంతెచ్చాను చూడు" హైండ్ బ్యాగ్ తెరస్తు.

వరే...తమ్ముడు ఆ తెచ్చింది ఏదో...గాని, ముందు కాస్త ఎంగిలిపడి, తాఫీగా కూర్చొని మాట్లాడుకోండి" సముదాయించింది సంధ్య.

అవును బావ! లంచ్ కానించి తీరిగ్గా మాట్లాడుకోవచ్చు

జానకి శ్రీరామ్ చెయ్యిపట్టి లాగింది

000

వరే...తమ్ముడు ఇన్నాల్లు ఎక్కడ వున్నావు. ఎలా వున్నావు? ఇలా తిరగడు నాకేమీ నచ్చటం లేదురా! నువ్వు చంటివాడిగా వున్నప్పుడు నాన్న చనిపొయ్యాడు. ఎన్నో కష్టాలుపడి అమ్మ రత్నమ్మ నిన్ను బ్రతి కించింది. ఆమె చనిపోయేటప్పుడు నిన్ను నాకు అప్పగించి కన్నుమూసింది. ఆనాటి నుండి నిన్ను కంటికి రెప్పలా పెంచాను. అయినా మీ బావ మాటలకు అలిగి పొయ్యావు. మళ్లి ఎన్నాళ్లకో తిరిగి వచ్చావు. అయినా, సంతోషగ వుంది" కళ్లనుండి వచ్చిన కన్నీరును తుడుచుకుంటు, చూడు శ్రీరామ్ మీ బావ సంగతి నీకు తెలియనిదికాదు. మొరటు మనిషి, దీనిగొంతు కొయ్యటానికి అల్లునికోసం ఊరు ఊరు అనకుండ తెగ తిరుగుతున్నాడు. సంబంధాలు తెచ్చినా...దీనికి నచ్చటంలేదు. అస్తమానం నిన్నే... తలచు కుంటూ ఏడుస్తూ వుంటుంది. ఈ తండ్రీ కూతుళ్ల మధ్యనే నలిగి జీవచ్ఛంలా తయారయ్యాను అంటు సంధ్య వాపోయింది.

"బావగారు! నాన్నగారు రేపొస్తారు. ఆ తరువాత బావను తప్ప నేనెవరిని చేసుకోనని బల్లగుద్ది చెబుతాను బావ! అంది జానకి.

"జానకి చెప్పిన మాట సబబు గానే ఉంది కాని అతని ప్రవర్తననే నాకు గోచరించడం లేదు ఆ మన్యం కొండ వేంకటేశ్వరస్వామి ఎలా...చేస్తాడో...ఏమో...అంత ఆయన దయ" శ్రీరామ్‌కు.

జానకికి అన్నం వడ్డించింది సంధ్య.

అనంతరం అందరు నిద్రకు ఉపక్రమించారు.

అప్పుడు రాత్రి సమయం 9 గంటలు. గోడ గడియారం టంగ్ టంగ్ మంటు తొమ్మిది సార్లు కొట్టింది.

పెద్దగా ఆవలిస్తు "అబ్బ! రాత్రి తొమ్మిది గంటలు దాటిన నిద్ర రావటం లేదు" పడుకోబొయ్యాడు శ్రీరామ్.

"భావ! శ్రీరామ్ భావ! ఇటుచూడు ఆకాశంలో చంద్రుడు ఎలా మేఘాలపై ఎలా తేలాడిపోతు న్నాడో... రాభావ!" ప్రాధేయపడ్డది జానకి.

"నేను బైట చలికి తట్టుకోలేను. ఆకాశంలో వున్న చంద్రుడు మనవాడే...ఆయనను చూడకపోయిన కోప గించుకోడు గాని, మన మధ్య నున్న మాటా మంతి వుంటే...రేపొద్దున మాట్లాడు కోవచ్చు. వెళ్లి బుద్ధిగా పడుకో..." అన్నాడు శ్రీరామ్ తమాయించుకుంటూ.

బావ! నాపెదవులపై నీ నామమే. నా మనసులో నీ రూపమే. నువ్వు లేనిదే...నేను లేను. నేను బ్రతుకుతున్నది, నవ్వుతున్నది కేవలం నీ కోసం. నేను కూడ పెళ్లాడితే...నిన్నే పెళ్లాడుత. లేకుంటే కుమారి గానే ...నా దారి గోదారే...బావ!" జీరబోయిన గొంతుకతో అంది. "జానకి! నీశపథం బాగుంది. అయినా...ఏమి చూసి నన్ను కోరుకుంటున్నావు?" అని ప్రశ్నించాడు.

"అదికాదు భావ! నా మాట విని నా వంక చూడు" అంది జానకి

"అబ్బ! నీ మొండితనం ఇంక మాననట్టున్నావు. లేచి, జానకి బుగ్గ పై చిటికె వేశాడు.

"అబ్బ! పో భావ! సరసానికి, వేళాపాళా వుండాలి" బుంగ మూతిపెట్టి.

"రావటానికి, కూడ హద్దుపద్దు వుండాలిగా..."చమత్కరించాడు.

"ఏమో...! నీతో నేను వాధించలేను బాబు! కూర్చోబావ! నాన్నగారు అబ్బాయిల వేటకు వెళ్లాడు. ఎందుకో...తెలుసా!" అంది.

తెలుసు. నాకు నిన్ను దూరం చెయ్యడానికి, అయిన మన బంధాన్ని ఏవరూ...విడదీయని బంధం. మెడలో తాళికడుతాను నా అర్ధాంగిగా చేసుకుంటాను. ఇది సత్యం అన్నాడు ప్రతిజ్ఞ చేసినట్టు.

బావ! నాపెదవులపై నీ నామమే. నా మనసులో నీ రూపమే. నువ్వు లేనిదే...నేను లేను. నేను బ్రతుకు తున్నది, నవ్వుతున్నది కేవలం నీ కోసం. నేను కూడ పెళ్లాడితే...నిన్నే పెళ్లాడుత. లేకుంటే కుమారి గానే ...నా దారి గోదారే...బావ!" జీరబోయిన గొంతుకతో అంది.

"జానకి! నీశపథం బాగుంది. అయినా...ఏమి చూసి నన్ను కోరుకుంటున్నావు?" అని ప్రశ్నించాడు.

"భావ! డబ్బు, అధికారం నాకన అవసరం. కావాలి నీ హృదయం, స్త్రీని గౌరవించే వ్యక్తిత్వం గలవాడివి అన్నిటి కన్న మించిన కవి రాజువు. అంతకన్న నాకు కావలసినది ఏమున్నది బావ. కలం పట్టుకున్నా వంటే...కావ్యాలు ఎన్నెన్నో. కవిత్వం వొలక బోసిన కురుయును కాసులు" వివర్ణమైన ముఖంతో అంది.


"నీ వర్ణణ అమోఘమే. నీ వనుకున్నంత మనిషినేనా? నేను

అన్నాడు. చమత్కారిగా శ్రీరామ్.

"అపోహలో పడి, నిన్ను నువ్వే మరచిపోతున్నావు. బావ! పూర్వం ఆంజనేయస్వామి కూడా...లంకా సముద్రాన్ని దాటుతానో...లేదో! అని, తన అసమర్థతను ప్రకటించుకున్నాడట. అలాగే వుంది నీ ప్రవర్థన. చూడు బావ! నీ సరసన నేనుంటే నీ ఇల్లు లక్ష్మిదేవి విలాస మవుతుంది" అభివర్ణించింది.

"జానకి! నీవన్నది సత్యం. వివాహం మనస్వంత విషయం. ఇందులో ఇతరులకు ప్రమేయం వుండదు. నీ అభిప్రాయాన్ని మీనాన్న గారికి నిక్కచ్చిగా చెప్పు ఆయన కొంతవరకు వినకపోడు. నీ మాట కాదనే శక్తి బహుశ ఆయనకు ఉండకపోవచ్చు. ఒకవేళ వినకపోతే...అలనాడు శ్రీకృష్ణపరమాత్ముడు రుక్మిణిని లేవతీసుకపోయినట్టు తీసుకెళ్లి పెళ్లిచేసుకుంటాను, మన్యంకొండలో. ఏమంటావు? "అనునయించాడు. శ్రీరామ్. "అలాగే బావ! నాన్నకు చెప్పి చూస్తాను. లేదంటే నీ దగ్గరకే వచ్చి నీ చేత మూడుముళ్లు వేయించు కుంటాను". తమాయించుకుంటు అంది జానకి.

"మొత్తానికి ఈ కాలపు పిల్ల వనిపించుకున్నావు" అన్నాడు. అంతలో సంధ్య రానేవచ్చింది. "జానకి! రామ్మ పది గంటలు కావస్తున్నది. తమ్ముడు పడుకో" అంటు జానకిని తీసుక వెళ్లింది.



000

ఎక్కడి నుండో మేలుకొలుపు ధ్వనులు, కోడి కూసింది పక్షులు అల్లరి పెడుతున్నాయి. సంధ్య ఇంటి తలుపులు మూసేవున్నాయి. అంతలో సంధ్య-సంధ్య అన్న అరపులు ఆ అర పుల్లో సంధ్య తలుపులు తెరచింది.

"ఇంతలో మబ్బుల్లో వచ్చారేటండి?" విస్మయంగ అంది సంధ్య.

వేకువ జామున మబ్బుగానే వుంటుంది. కోడి కూసింది తెల్లారింది. అంటూ కూర్చుంటు...అబ్బబ్బ! ఏమి సంబంధాలో...ఏమి సంబంధాలో... ఏమో...తిరిగి తిరిగి వేసారి పొయ్యానంటే నమ్ము. నీ కూతురును ఏ నచ్చత్రంలో కన్నావో!

కాని, నా జాతక చక్రం భూ చక్రంలా అయిందంటే నమ్ము. ఎవరిని పట్టుకున్న అయిదు లక్షలు. ఆరుత లక్షలు...ఎలా తెచ్చేది. ఎలా చచ్చేది" వాపోయ్యాడు. సంధ్య భర్త రంగన్న.

000

'నీ కెప్పుడో...చెప్పాను ఇంట్లో రత్నాన్ని పెట్టుకుని, వట్టి కాళ్ల కోసం తిరుగుతున్నావు" అంది సంధ్య.

అపోహలో పడి, నిన్ను నువ్వే మరచిపోతున్నావు. బావ! పూర్వం ఆంజనేయస్వామి కూడా...లంకా సముద్రాన్ని దాటుతానో...లేదో! అని, తన అసమర్థతను ప్రకటించు కున్నాడట. అలాగే వుంది నీ ప్రవర్థన. చూడు బావ! నీ సరసన నేనుంటే నీ ఇల్లు లక్ష్మిదేవి విలాస మవుతుంది" అభివర్ణించింది. "జానకి! నీవన్నది సత్యం. వివాహం మన స్వంత విషయం. ఇందులో ఇతరులకు ప్రమేయం వుండదు.

"ఎవడే...ఆ రత్నం కాళ్లు కడిగి, కళ్లద్దుకొని మరీ నెత్తిన బోసుకుంటాను. చెప్పు" ఆశ్చర్యపోతు అన్నాడు రంగన్న.

"చెప్పుతాను కాని, కోపగించుకోనంటే...చెబుతాను"

"అబ్బబ్బ! తిరిగి తిరిగి వేసారి పొయ్యానే విసిగించక, ఆ మణిరత్నం ఎవరో చెప్పు" ప్రాధేయ పడ్డాడు రంగన్న.

"రత్నం లాంటివాడు ఎవరో...గాదు మన శ్రీరామే. ఎప్పుడో మీరన్న మాటలకు బాధపడివెళ్లిపోయాడే గాని. మీరంటే ఎంతో గౌరవముంది. సాక్షాత్తు బుద్ధావతారుడై, వచ్చాడండి. వానిప్పుడు చూశావంటే...నీ మనసు కరిగి...వాగులా ప్రవర్తిస్తుంది." చమత్కరించింది.

000

"అంటే...ఇంట్లో అవతరించాడన్న మాట"...అంటుండగానే...శ్రీరామ్ వచ్చి నమస్కరించాడు.

"వరే..శ్రీరామ్! ఎప్పుడొచ్చావు? నువ్వు పోయినప్పటినుండి ఒక ప్రక్క కోపం, మరో ప్రక్క తాపం" నింపాదిగా అన్నాడు రంగన్న.

ఇంట్లో నుండి వెళ్లిపోయి ప్రభుత్వ ఉద్యోగిగా, ఇంటికి తిరిగి వచ్చాడు. అంతేకాదు కవిరాజుగా అయ్యాడు అన్న సంధ్య మాటలకు, అందరు పగులబడి నవ్వారు.

000

"అల్లుడుగారు! ఇక అంతా నీ ఇష్టమే. ఈ ఇంట్లో నీకు తిరుగులేదు. జానకిని అర్థాంగిగా చూసుకో... మమ్ములను తాత అమ్మమ్మలుగా చేసుకో" అన్నాడు రంగన్న.

మళ్లీ అందరూ నవ్వారు.

"ఇంకేమి? నీ సీఘ్రమే కళ్యాణ ప్రాప్తిరస్తు. అంది సంధ్య మళ్లీ నవ్వారు. పట్టుకొని